విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 05, మే 2025

అల్ట్రాటెక్‌కు 'వరం'
కనుమరుగవుతున్న స్థలం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: బడుగు బలహీన వర్గాలు పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందేందుకు ప్రభుత్వంస్థలం కేటాయించి ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేసింది. లబ్ధిదారుల ఎంపిక జరగకపోవడంతో స్థలం నిరుపయోగంగా ఉండడంతో థర్డ్ ప్లాంట్‌ను నిర్మిస్తున్న అల్ట్రాటెక్‌కు వరమైంది. మండల కేంద్రమైన కొలిమిగుండ్ల సమీపంలో ఇటిక్యాల పరిధిలో 8 సంవత్సరాల కిందట ఇండస్ట్రియల్ పార్కును (ఏపీఐఐసీ) ఏర్పాటు చేసింది. పార్కులో స్థల అభివృద్ధిని చేయడంతో పాటు విద్యుత్ స్తంభాలు, గ్రావిల్ రోడ్లు వేసిన స్థలం చుట్టూ కంచె లేకపోవడంతో అక్రమార్కుల ఇష్టానుసారమైంది. ఇదే అదునుగా అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం థర్డ్ ప్లాంట్ నిర్మాణాన్ని పెట్నికోట గ్రామ పరిధిలో చేపట్టింది. నిర్మాణ స్థలానికి వెళ్లేలా అల్ట్రాటెక్ రహదారిని ఏర్పాటు చేసుకోకపోవడంతో అక్కడికి వెళ్లే వాహనాలు యదేచ్ఛగా ఇండస్ట్రియల్ పార్క్ మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. అల్ట్రాటెక్ యాజమాన్యం సొంత రహదారిని ఏర్పాటు చేసుకోకపోవడంతో కేజీబీవీ సమీపంలోని ఇండస్ట్రియల్ పార్క్ మీద భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో దుమ్ము ధూళి కూడా భారీగా వెలువడుతున్నది. ఏపీఐఐసీ అధికారులు పార్కు చుట్టూ కంచె ఏర్పాటు చేసుకోకపోవడంతోనే వాహనాల రాకపోకలతో పార్కు స్థల స్వరూపమే మారిపోతున్నది. పార్కు స్థలంలో రాకపోకల అనుమతి పై కూడా విమర్శలు వెలువెత్తుతున్నాయి. భారీ సిమెంట్ పరిశ్రమ నెలకొల్పేటప్పుడు యాజమాన్యం సొంత రహదారులు ఏర్పాటు చేసుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండంపై ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సమంత అధికారులు ఇండస్ట్రియల్ పార్కు స్థలాన్ని రక్షించుకోవాలని, ప్రైవేట్ వాహనాలు వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జొన్న కొనుగోలు కేంద్రాల
దోపిడీని అరికట్టాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జొన్న రైతుల నుండి అధికారులు కొంతమంది దళారులను ఏర్పాటు చేసుకొని అధికంగా డబ్బులు వసూలు చేస్తూ అవినీతిలో మునిగిపోతున్నారని రైతులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తూ వారి నుండి అవినీతికి పాల్పడుతూ డబ్బు రూపంలో వసూలు చేస్తున్నారని అటువంటి వారితో రైతులు కాపాడి అక్కడ జరుగుతున్న అవినీతిని అరికట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్నలు డిమాండ్ చేశారు. ఆదివారం వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో సెంట్రల్ వేర్ హౌస్ వద్ద జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసిన రైతులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు వైఫల్యం చెందారని జొన్న రైతుల నుండి కొనుగోలు చేసేందుకు లంచం ఎవరు ఎక్కువ ఇస్తే వారికి ప్రాధాన్యత ఇస్తూ అడ్డగోలుగా కొనుగోలు చేస్తూ రైతులకు ఏమాత్రం సమాచారం చెప్పకుండా జొన్నలు తెచ్చిన రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. జొన్న రైతులను ఇబ్బంది కలిగించకుండావేర్ హౌస్ ప్రభుత్వ అధికారులు వారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసి రైతాంగం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకోవాలని లేనిపక్షంలో సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

భగీరథ మహర్షి జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల స్థానిక టేక్కే నాగుల కట్ట దగ్గర ఉన్న శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ భగీరథుడు వారి పూర్వ పితామహులకు స్వర్గప్రాప్తి కల్పించుటకు దివి నుండి గంగను భువికి దిగివచ్చేలా చేశారని, ఆ మహాప్రయత్నం చేసి జలంను భూమిపై తెచ్చిన ఆ మహానీయుడిని స్మరించడం మనందరి బాధ్యత అని కొనియాడారు. అనంతరం వడపప్పు, పానకం పంపిణీ చేసారు. ఈ కార్యాక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల జిల్లా సగర సంఘం నాయకులు,మాజీ కౌన్సిలర్ మధుసాయి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

విశాలాంధ్ర - శ్రీశైలం : శ్రీశైలం మహా క్షేత్రానికి భక్తుల పెరిగింది వేసవి సెలవులు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు దేశ నలుమూలల నుండి శ్రీశైలం చేరుకొని పవిత్ర పాతల గంగలో పుణ్య స్నానాలు ఆచరించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వాళ్లను దర్శించుకునేందుకు పోటీపడ్డారు భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఆలయ అధికారులు ఆలయ వేళలో మార్పులు చేశారు. సుమారు 40వేల మంది పైగా భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకున్నారని అంచనా..

ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే బుడ్డా

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలో శ్రీమతి రోఖియాబి దర్గా ఉరుసు సందర్భంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదివారం దర్గాలో ప్రత్యేక ప్రార్థన చేసి చాదర్ నిర్వహించారు. ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. దర్గా కమిటీ నాయకులు, ముత్తవల్లి దర్గా సంప్రదాయం ప్రకారం సన్మానించారు. పట్టణ అధ్యక్షులు ఖాలీలుల్లాఖాన్, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, మండ్ల శంకర రెడ్డి, మోమిన్ రసూల్, హీదాయత్, ఆంజనేయులు, తెలుగు శ్రీనివాసులు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న సిమెంటు లారీ

విశాలాంధ్ర - బనగానపల్లె : కడప జిల్లా నుంచి హైదరాబాద్‌కు సిమెంటు లోడ్‌తో వెళ్తున్న ఐచర్ లారీ ఆదివారం తెల్లవారుజామున బనగానపల్లె పట్టణంలో కర్నూల్ రహదారి ఎమ్‌డిహెచ్ హాస్పిటల్ సమీపంలో వద్ద డివైడర్‌ను అతివేగంగా ఢీకొని బోల్తా పడింది. తెల్లవారుజామున సమయం రోడ్డుపై ప్రజలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు నూర్ అహ్మద్ స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో ఐచర్ వాహనాన్ని తొలగింపు చర్యలు చేపట్టారు. డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్ల ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు.

ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్షలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జిల్లాలో నాలుగు పరీక్షా కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్టు (నీట్) పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగింది. అయితే విద్యార్థులను 11 గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. లోపలికి అనుమతించే క్రమంలో విద్యార్థినీ విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లాలో మొత్తం 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో 1,176 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా ఇందులో 1,144 మంది హాజరు కాగా,మరో 32 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రంలో 360 మంది విద్యార్థులకు గాను 351 మంది, బస్టాండ్ సమీపంలో ఉన్న గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ పరీక్షా కేంద్రంలో 216 మంది విద్యార్థులకు గాను 211మంది, టేక్కే ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 360 మంది విద్యార్థులకు గాను 351 మంది, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరీక్షా కేంద్రంలో 240 మంది విద్యార్థులకు గాను 231 మంది విద్యార్థులు (97.27 శాతం) హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి కృషి : మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె : ఆలయల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్రరోడ్లు భవనాల పెట్టుబడులు మౌలిక సదుపాయాలు శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని భానుముక్కల కొట్నాల లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమాన్ని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి బిసి ఇందిరరెడ్డి దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో శ్రీవాణి ట్రస్ట్ కింద కోటి 85 లక్షల రూపాయలతో నిధులు మంజూరు కాగా ఆలయ నిర్మాణం కొన్ని కారణాలవల్ల వాయిదా పడిందని మరలా నేడు బనగానపల్లె నియోజకవర్గం ప్రజలు, వెంకటేశ్వర స్వామి కృపతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో మంత్రి హోదాలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డితో మాట్లాడి ముఖ మండపం మూడంతస్తుల రాజగోపురం, గ్రానైట్ ఫ్లోరింగ్ కొరకు మూడు కోట్ల పది లక్షల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. తాను 2014-2019 ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 16లక్షల రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేయగా నేడు వడ్డీతో కలిపి 31 లక్షల రూపాయలు జమ అయ్యిందని తెలిపారు. దేవాలయం స్థలం విస్తరణ కొరకు తన సతీమణి బిసి ఇందిరా సేవింగ్ నుండి 6 సెంట్లు స్థలం రూ.50 లక్షలతో కొనుగోలు చేసి ఆలయం నిర్మాణం కొరకు ఉచితంగా అందచేసిందన్నారు. గతంలో ఆలయం నిర్మాణం కొరకు దాతలు రూ.27 లక్షల 55 వేలు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. మరల రెండో ఫైనాన్సింగ్ ఇయర్‌లో కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి మూడు కోట్ల 15 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మరల తాను మ్యాచింగ్ గ్రాంట్ కింద కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 31లక్షలు ఇస్తానని సభా ముఖంగా తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల సహాయ సహకారాలతో భానుముక్కల వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణాన్ని గొప్పగా నిర్మిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సూపరింటెంట్ సురేష్ రెడ్డి, ఈవో బ్రహ్మానంద రెడ్డి, నంద్యాల జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, సర్పంచ్ తులసి రెడ్డి, నూకల విజయుడు, నల్లగట్ల వెంకటేశ్వర్లు, గాలి మద్దిలేటి రెడ్డి, ముత్తుకూరు శ్రీనివాసులు, గాదంశెట్టి వేణుగోపాల్, గుండె రవికుమార్, కాంట్రాక్టర్ శ్రీధర్ రెడ్డి , పిఏలు మురళీమోహన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రామలింగారెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, భరతుడు, హ్యూమన్ రైట్స్ నాగేష్, ఉపాధ్యాయుడు నాగరాజు, బచ్చు శరత్, కోడూరు కమల్ తేజ రెడ్డి,సీఐ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : డీఎస్సీ వ్రాస్తున్న ఉర్దూ మీడియం విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు టిడీపి యువ నాయకుడు ఎన్ఎండీ ఫయాజ్ ఆదివారం తెలిపారు. ఎన్ఎండీ ఫయాజ్ మాట్లాడుతూ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్, మైనారిటీ సంక్షేమ శాఖ, అమరావతి తరుపున జొయ ఉర్దూ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉర్దూ డీఎస్సి ఉచిత శిక్షణ తరగతులు 5 మే నుండి 15 జూన్ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నంద్యాల జిల్లా లోని ఉర్దూ మీడియం అభ్యర్థులు ఈ స్వర్ణ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ షారూఖ్ దృష్టికి తీసుకు వెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్సి వ్రాస్తున్న ఉర్దూ మీడియం అభ్యర్థులకు మైనారిటీ సంక్షేమ శాఖ తరుపున ఉచిత మేటీరియల్ పంపిణీ చేయుటకు కృషి చేస్తానని తెలిపారు. ఉర్దూ పాఠశాలల బలోపేతం కొరకు ఉర్దూ విద్యార్థుల విద్యా భవిష్యత్తు కు ఎల్లప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జొయ కోచింగ్ సెంటర్ అసోసియేట్ డైరెక్టర్ సి.ఫజ్లులూర్ రెహమాన్ మాట్లాడుతూ 5 మే నుండి డీఎస్.సి. వ్రాస్తున్న ఉర్దూ విద్యార్థులకు స్థానిక ముల్లాన్ పెట బాలికల ఉన్నత ఉర్దూ పాఠశాలలో ఉదయం 9-30 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉచిత డీఎస్ సి శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని తెలిపారు. వివరాల మేరకు ఫోన్ నంబర్ 9059590071 కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ నాయకులు సి. అబ్దుల్ అజీజ్, షమీమ్ భాను, షోయబుజ్జమాన్ తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులకు అడ్డగా
ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలు

విశాలాంధ్ర - రుద్రవరం : మందుబాబులకు మద్యం సేవించడానికి ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలు అడ్డగా మారుతున్నాయని ఆయా గ్రామాలకు చెందిన వారు ఆరోపి స్తున్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ భవన సమీపంలో, ఉన్నత పాఠశాల మైదానంలో, పెద్ద కమ్మలూరు ఉప ఆరోగ్య కేంద్ర ప్రాంగణం, చిన్న కమ్మలూరు సచివాలయ, దేవాలయాల ప్రాంగణాలలో ఇలా పలు గ్రామాలలోని బడులు, గుడులు,సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయల ప్రాంగణాలలో మద్యం సేవిస్తూ మందుబాబులకు అడ్డాగా మారుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీగా అంజాద్ భాష

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అంజాద్ భాషను రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నా కష్టాన్ని గుర్తించి నాపై అభిమానంతో ఎంతో నమ్మకంతో రాష్ట్రస్థాయిలో నన్ను రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీగా పోస్ట్ ఇప్పించి నన్ను గౌరవించిన నా ప్రాణ సమాన మైన శ్రీశైలం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసన సభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డికి హృదయపూర్వక ధన్యవా దాలు తెలిపారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనార్టీలు పూర్తిగా మద్దతు ఇచ్చే విధంగా ముస్లిం మైనార్టీలతో పార్టీని బలోపేతం చేసి పార్టీ గెలుపుకు అనునిత్యం కృషి చేస్తాను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్ర మైనా ర్టీలకు ప్రతినిధిగా మైనార్టీ సమస్యలపై అనుని త్యం స్పందిస్తూ ఈ మైనార్టీ వ్యతిరేక కూటమి ప్రభుత్వాన్ని ఎండగట్టి మైనార్టీలకు న్యాయం జరిగే విధంగా పోరాడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి నా శక్తికి మించి కృషి చేస్తానన్నారు. నంద్యాల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు గౌరవనీయులు కాటసాని రాంభూపాల్ రెడ్డికి, నాకోసం ప్రత్యేకంగా చొరవ చూపినటువంటి ఎమ్మెల్సీ ఇసాక్ భాషకి, కర్నూలు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డికి, ఆంధ్ర రాష్ట్రం మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు అంజాద్ భాషకి, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్ భాషాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని ఎన్టీయర్, కేవీకే స్టేడియంలో ఆత్మకూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప విషయమని ఆత్మకూర్ పట్టణ ప్రముఖ వైద్యులు ప్రసన్న లత, మన్సూర్ బాషా తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూర్ కెవికె స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్ ముగింపు కార్యక్రమానికి విచ్చేసి క్రీడా కారులకు బహుమతులు ప్రదానం చేశారు. వారు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపు ఓటములు సమానంగా తీసుకొనీ ఆడాలన్నరు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రీడా ప్రాంగణంలో ఏటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా టోర్నమెంట్ నిర్వహించిన స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా మరియు వారి బృందాన్ని అభినందించారు. త్వరలో వేసవి శిక్షణ శిబిరాలకు సంబందించి వేసవి శిక్షణ శిబిరాల (సమ్మర్ క్యాంప్) అవగాహన సదస్సులు సద్వినియోగం చేసుకోండి అన్నారు. గెలుపొందిన మొదటి బహుమతి విజేతలకు 50,000 రూపాయలు నగదు ట్రోఫీ మరియు ద్వితీయ బహుమతి విజేతలకు 30,000 నగదు ట్రోఫీ అందజేశారు.వేసవి శిక్షణ శిబిరాలను అనుమతులు ఇచ్చిన రాష్ట్ర క్రీడా చైర్మన్ రవి నాయుడుకి , నంద్యాల జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎంఎన్ వి.రాజుకి కృతజ్ఞతలు తెలిపారు. స్పోర్ట్స్ చైర్మన్ పస్పిల్ మున్నా మాట్లాడుతూ టోర్నమెంట్ కి నగదు బహుమతులు ఇచ్చిన శాంతిరాం హాస్పిటల్ అధినేత శాంతి రాముడు, శివ రామ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల కరస్పాండెంట్ తాజుద్దీన్, స్టేడియం ఇంఛార్జి జునైద్ బాషా,ఫిరోజ్, అసదుల్లా క్రీడాకారులు పాల్గొన్నారు.

వైభవంగా వాసవి కన్యకా పరమేశ్వరి మహా కుంభాభిషేక వజ్రోత్సవం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మహా కుంభాభిషేక వజ్రోత్సవ వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. ఐదు రోజులపాటు జరిగే ఈ వజ్రోత్సవ వేడుకలకు హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి తీర్థ మహాస్వామి. పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞా సరస్వతి ఆధ్వర్యంలో వేద పండితులు రుద్రా హెూమ కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయ నిర్మాణం జరిగి నేటికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా వజ్రోత్సవ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి మహా కుంభాభిషేకము, చతుశ్షష్టి కళార్చన కార్యక్రమాలను అంగవంగా వైభవంగా చేపట్టారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ వజ్రోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొననున్నారు. వజ్రోత్సవాల్లో మొదటి రోజు ఆలయంలో గోపూజ, గణపతి పూజ, గంగాయానం, చండీ,లక్ష్మీ,గణపతి, రుద్ర హెూమా లు జరిపారు. హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి తీర్థ మహాస్వామి ఆధ్యాత్మిక ప్రసంగాలు పెనుగొండ పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి ఆధ్యాత్మిక ప్రవచనలు చేయనున్నారు. హంపి పీఠాధిపతి ఆధ్వర్యంలో మహాకుంభా భిషేకం, మహా పూర్ణాహుతి, వాసవి మాత గ్రామోత్సవం జరుపనున్నారు. మొదటిరోజు జరిగిన హెూమ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కోయిలకుంట్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెండేకంటి కిరణ్ కుమార్ దంపతులు , దేవి జువెలర్స్ అధినేత, పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ దేవి సుబ్రమణ్యం ఆయన సోదరుడు దేవి నాగరాజు దంపతులు, ఆర్యవైశ్య యువజన సంఘం యువ నాయకులు కర్నాటి అభిలాష్ వారి కుటుంబ సభ్యులు, కాలువ నాగేశ్వరరావు వారి సోదరుడి కుటుంబ సభ్యులు లతో పాటు అనేకమంది ఆర్యవైశ్యులు వారి కుటుంబ సభ్యులు హెూమ క్రతువులో కార్యక్రమంలో పాల్గొన్నారు. వాసవి మాత వజ్రోత్సవాలను తిలకించేందుకు ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఈ నెల 5వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉ.9:30 గం.లకు ప్రారంభించి మ.12:30 గం.లకు పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రీవియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 05వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

భగీరథ మహర్షికి నివాళులర్పించిన మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె : సగరుల కుల దైవం, శ్రీ భగీరథ మహర్షి జయంతిని నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ అధికార కార్యక్రమంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషదాయకమని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని బస్టాండ్ దగ్గర భగీరథ మహర్షి విగ్రహానికి సగర కులస్తులతో కలిసి నివాళిఅర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ గంగను భువికి తెచ్చిన ఆ మహర్షిని పూజించుకోవడం మనం దరి కర్తవ్యంగా భావించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఏదైనా సాధిం చాలనే పట్టుదల ప్రేరణకు భగీరథ మహర్షిని గుర్తు చేసుకుంటామన్నారు. బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూషణ, సర్పంచ్ గుర్రప్ప, కటిక వాణికుంట బాలరాజు సగర కులస్తులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడి ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర-పాణ్యం : ప్రముఖ శైవ క్షేత్రం మండల పరిధిలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి మూడు లక్షల రూపాయలు ఆదివారం విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో రామకృష్ణ తెలిపారు.దేవస్థానం నందు భక్తుల సహకారంతో నిర్వహించబడుతున్న మహా ప్రకారం నిర్మాణం నిమిత్తం ముచ్చుమరి గ్రామానికి చెందిన కాటం రఘునాథ్ రెడ్డి,శిల్పల కుమారుడు సూర్యచంద్రారెడ్డి ఒక లక్ష రూపాయలు, తాటిపాడు గ్రామానికి చెందిన రాయపు రామచంద్రారెడ్డి, శృతిల కుమార్తె సాన్వి లక్ష రూపాయలు, పారుమంచల గ్రామానికి చెందిన మందడి సుబ్బారెడ్డి,సూర్య కళావతమ్మ కుమారుడు సరేంద్రనాథ్ రెడ్డి లక్ష రూపాయలు విరాళంగా ఆలయ అర్చక,అధికార సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు నారాయణస్వామి, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, సిబ్బంది సుబ్బారెడ్డి దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలకు జై కొడదాం

విశాలాంధ్ర- బనగానపల్లె : పట్టణంలో రానున్న వినాయక చవితి పండుగ ఉత్సవాల్లో పర్యావరణ పరిరక్షణకు ముప్పు తెచ్చే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలకు స్వస్తి పలికి మట్టి విగ్రహాలను మాత్రమే వాడాలని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి సతీమణి శ్రీమతి ఇందిరా రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బనగానపల్లె పట్టణంలోని కొండపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పునః నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాలను నిమజ్జనం రోజున చెరువల్లో వేయడం ద్వారా నీళ్లు కలుషితమై దాని ప్రభావం మనం తినే ఆహారంపై చూపుతుందని అన్నారు. పర్యావరణానికి ముప్పు తెచ్చే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడకాన్ని తగ్గించేందుకు ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలని వాడాలని గణేష్ మండల కమిటీ తీర్మానించిందని అన్నారు. ఈ ఏడాది తాను సొంత ఖర్చుతో అందరికీ అవసరమైన చిన్న వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కైప చెరువు వద్ద శాశ్వత వినాయక ఘాట్ నిర్మాణం చేపట్టాలని కోరగా ఆయన తప్పకుండా తన సతీమణి ఇందిరమ్మ కోర్కె నేరవేరుస్తానని అన్నారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, టంగుటూరి సీనయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు నాగేష్, ఉపాధ్యాయుడు నాగరాజు ఉత్సవ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

కడుపునొప్పితో యువతి ఆత్మహత్య

విశాలాంధ్ర - బనగానపల్లె : కడుపు నొప్పితో యువతి ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన ఫతేనగర్ గ్రామంలో చోటుచేసుకుంది. బనగానపల్లె మండలం ఫతే నగరం గ్రామానికి చెందిన చెందిన మద్దయ్య కుమార్తె మమత 16 సంవత్సరాలు పేడ రంగు ప్యాకెట్లు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అధిక ఫీజులకు వ్యతిరేకంగా ఉద్యమం

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక సీ.ఆర్.భవన్‌లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏఐ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ జిల్లావ్యా ప్తంగా ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభించుకున్న విద్యాసంస్థలు అధిక ఫీజుల తోటి విద్యార్థుల తల్లిదండ్రుల ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇది తెలిసి కూడా తెలియనట్లు డీఈవో, ఆర్ఐవో ఉండడం బాధాకర మన్నారు. అడ్మిషన్లతోపాటు పాఠశాలల్లో కళాశాలలో కూడా పాఠ్యపుస్తకాలని అమ్ముతూ 8వేల నుంచి 25 వేల దాకా వసూలు చేస్తా ఉన్నా రని ఇది చట్టరీత్యా నేరమైన కూడా యతే చ్ఛగా పాఠ్యపుస్తకాలమ్మకం జరుగుతా ఉం దని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ ఫీజుల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేసి అంద రూ విద్యార్థులు చదువుకునే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సెలవు దినాలలో కూడా కళాశా లలో నడుపుతూ విద్యార్థులని తీవ్ర ఒత్తిడి చేస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆర్ఐవో మాత్రం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యార్థులు ఏమైపోతే మాకేం కళాశాల నుంచి డబ్బులు వస్తే చాలు అనే విధంగా ఉన్నారని తక్షణ మే గతంలో ఆర్ఐఓ చేసినటువంటి అవినీతిపై విచారణ కమిటీని ఏర్పాటు చేసి ఆర్ఐవోని సస్పెండ్ చేయాలని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి సి.అశోక్, నగర సహాయ కార్యదర్శి మధు ఉపాధ్యక్షులు బాలాజీ, నగర నాయకులు సమీర్ అబ్దుల్లా,సామెల్, వీరాంజనేయులు, జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించడంలో
పాలక ప్రభుత్వాలు విఫలం

విశాలాంధ్ర - దేవనకొండ : తిరుపతిలో ఈనెల 15 నుండి 18 వరకు జరిగే ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల లో యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి.గిడ్డయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం మండల కేంద్రమైన సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బి.రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మే 15 నుండి 18 తిరుపతిలో జరిగే ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం తిరుపతి నగరంలో నిర్వహించబోయే జాతీయ మహాసభల వేదికగా భవిష్యత్తు కార్యాచరణ తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి, యువజన రంగ వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహించాల్సిన తరుణం ఆసన్నమైందని వారు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ దేశంలోని యువతకు ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించాల్సింది పోయి మతాల పేరుతో, ప్రాంతాల పేరుతో విభజన చిచ్చు పెట్టాలని చూస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నరసరావు, రైతు సంఘం మండల కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి.రమేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రామాంజనేయులు, ఏఐవైఎఫ్ మండల నాయకులు అబ్బాస్, పరమేష్, రాహుల్,నరేష్, అశోక్, నబి రసూల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యవిద్య అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్రంలో వైద్యవిద్య అభివృద్ధికి హెల్త్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డా.చంద్రశేఖర్ కృషి చేయాలని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ కోరారు. ఆదివారం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్- ఛాన్సలర్‌గా ఇటీవలే నియమితులైన సీనియర్ కార్డియాలజిస్ట్ డా.చంద్రశేఖర్ మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన హెల్త్ యూనివర్సిటీ వైస్ - ఛాన్సలర్ పదవి కర్నూలుకు చెందిన వైద్యునికి దక్కడం రాయలసీమ వాసులకు గర్వకారణమని అన్నారు. డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ తన వృత్తిగత జీవితంలో ప్రతి సందర్భంలోనూ టీజీ వెంకటేష్ ఆశీస్సులు తనకు లభించడం తన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు హార్ట్ ఫౌండేషన్ సభ్యులు నాగేశ్వరబాబు, వాసుదేవమూర్తి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్టాపన

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : భక్తిశ్రద్ధలతో గంగమ్మ దేవత ప్రాణ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట మంత్రోచ్చారణల తాళమేలాల మధ్య ఆదివారం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పాల నారాయణ అధ్యక్ష తన ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ బాబు హాజరై అమ్మవా రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి సమీపంలో వెలసిన గంగమ్మ దేవత అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మాట్లాడుతూ భక్తు లు చందాలతో దేవాలయాన్ని నిర్మించి గోప్రాణి అద్భుతంగా కట్టార న్నారు. గుడి ముందర ధ్వజస్తంభ ప్రతిష్టకు బోయిన నాగేష్ సహకరి ంచారన్నారు. వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ ఈశ్వరయ్య గౌడ్, మాజీ సర్పంచులు కొన్నూరు కిష్టయ్య, కొక్కు నాగన్న, బయటిగేరి గంగప్ప, చంద్రశేఖర్ గౌడ్, మాధవ్ కిష్టయ్య, వీరభద్రయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

భగీరథ మహర్షి పట్టుదల స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : భగీరథ మహర్షి పట్టుదల స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ పి.రం జిత్ బాషా పేర్కొన్నారు. ఆదివారం శ్రీ భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో ని కాన్ఫరెన్స్ హాల్‌లో భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్, సగర, ఉప్పర సంఘ నాయకులు పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భగీరథ మహర్షి జయంతి వేడుకలు జరుపు కుంటున్నామన్నారు. కఠోర శ్రమ చేసి దేనినైనా సాధించగలమని భగీరథ మహర్షి నిరూపించారని వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత లక్ష్యాలను సాధించి విజయాలు అందుకోవాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని బీసీ లందరూ సద్విని యోగం చేసుకోవాలన్నారు. గతంలో తాత్కాలికంగా మూతపడిన హాస్టల్స్‌ను కూడా తిరిగి ప్రారంభించ బోతున్నామన్నారు. బీసీ విద్యార్థుల కొరకు డీఎస్సీ స్టడీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతోం దన్నారు. విద్యార్థులు భగీరథ మహర్షిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో బీసీ వెల్ఫేర్ అధికారి కె.ప్రసూన, యాదవ కార్పొరే షన్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, నాయన బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివ,నాయన బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్,సగర సంఘం అధ్యక్షులు సత్యన్నా,సగర సంఘం సొసైటీ కన్వీనర్ దూదే కొండ కుమార్,కర్నూలు జిల్లా సగర సంఘం గౌరవ ప్రెసిడెంట్ డా.గిడ్డయ్య, సగర, ఉప్పర,సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం - బనకచర్ల ప్రాజెక్టును నిర్మించడం
చంద్రబాబుకు సాధ్యమేనా..?

విశాలాంధ్ర - కర్నూలు : పోలవరం - బనకచర్ల ప్రాజెక్టును నిర్మించడం రాష్ట్ర ముఖ్యమంత్రికి సాధ్యమేనని రాష్ట్ర సమా చార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ప్రకటించడం చూస్తే "ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగురుతానన్నట్లు ఉందని" సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాం జనేయులు ఒక ప్రకటనలో విమర్శిం చారు. ఆయన మాట్లాడుతూ అమరావతి పునర్ నిర్మాణ సభ చాలా విజయవంతం అయ్యిందని ముఖ్యమంత్రితో సహా అధికార పార్టీలనాయకులు ఆనందిస్తు న్నారు. కానీ ప్రధాని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పరస్పరం పొగడ్తలకె పరిమి తం అయ్యారు. రాజధాని నిర్మాణానికి, రాష్ట్రనికి ప్రత్యేక హెూదా,వెనుక బడిన రాయలసీమ,ఉత్తరంధ్ర ప్రాంతాల అభివృ ద్ధికి కొత్తగా నిధులు కేటాయించడానికి ప్రధాని నూతనంగా ప్రకటించదానికి ము ఖ్యమంత్రి కనీసం సభా ముఖంగా కోర డంలో కూడా ఘోరంగా విఫలం అయ్యా రు. శంకుస్థాపనలన్ని కేంద్ర మంత్రి వర్గం నిర్ణయించినవే తప్ప ఈ సభలో కొత్తగా ప్రకటించినవి కాదు. 2014లో అధికారం లో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం రాయల సీమ జిల్లాల్లో గుండ్రవుల, వేదవతి ప్రాజె క్టులకు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ప్రాజెక్టులకు నిధులు కేటాయి ంచడంలో శ్రద్ధ లేదు. పోలవరం పూర్తి అయితే తుంగభద్ర,శ్రీశైలం ప్రాజెక్టుల నుండి నీటిని నిల్వ చేసుకునే రిజర్వాయ ర్‌లు కూడా లేవు. సిద్దేశ్వరం అలుగు నిర్మాణం ప్రస్తావన లేదు.గత ప్రభుత్వంలో వరదలకు కొట్టుకొని పోయిన ప్రాజెక్టు లకు మరమ్మతులకు నిధులు కూడా లేవు. వీటికి ప్రాధాన్యత ఇవ్వకుండా 65 వేల కోట్ల రూపాయలతో పోలవరం -బనకచర్ల అనుసంధానం చేస్తానని ముఖ్యమంత్రి కొత్తగా వాగ్దానం చేయడం కేవలం రాష్ట్ర ప్రజలను, రాయలసీమ ప్రజలను మభ్య పెట్టడమే తప్ప మరొకటి కాదు.రాజధాని పునర్ నిర్మాణంకు కూడా ప్రధాని కేంద్రం నుండి నిధులు ప్రకటించలేదు. రుణాల తోనే నిర్మాణ పనులకు సిద్ధం అయ్యారు. ఈ అప్పులకే పరిమితం కాకుండా భారీ ప్రాజెక్టులకు, ఐకాన్ టవర్ నిర్మాణానికి మరో 30వేల కోట్ల రుణాలతో సిద్ద మవు తున్నారు. వాస్తవాలకు అనుగుణంగా కేంద్రం నుండి రాష్ట్రఅభివృద్ధికి ప్రత్యేక నిధులు రాబట్టెందుకు ముఖ్యమంత్రి కృషి చేయాలి. ప్రధాని ఈ సారైనా ఆంధ్రప్రదే శ్‌ను ఆదుకునేందుకు వాగ్దానాలు చేస్తార న్న ఆశించిన రాష్ట్ర ప్రజలకు తీవ్రనిరాశ కల్గిందని తెలిపారు.

తాగునీటి పైపు లైను లీకేజీ

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూ రులోని ప్రధాన రహదారిలో ఉన్న తాగునీటి పైపు లైను లీకేజీ అవడం తో నీరు వృధాగా పోతుందని ఆదివారం స్థానికులు ఆరోపిస్తున్నారు. తాగునీరు సరఫరా చేసిన ప్రతిసారి లీకేజీలతో ప్రధాన రహదారి చిత్తడిగా మారుతుంది. చివరి ఇళ్లకు తాగునీరు అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పిల్లల్లో ఆధ్యాత్మిక ప్రవృత్తిని పెంచాలి

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూలు నగరంలోని చిన్మయమి షన్ ఆధ్వర్యంలో 18వ చిన్మయ బాలల వేసవి సంస్కార సాధన శిభిరాన్ని వెంకటరమణ కాలనీలోని చిన్మయ మిషన్‌లో గత 18 సంవ త్సరాల నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కర్నూలుకు చెంది న ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు బి.శంకర్ శర్మ ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల్లో ఆధ్యాత్మిక ప్రవృత్తిని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడుతాయని, ధర్మాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్న చిన్మయ మిషన్ నిర్వహకులను ఆయన అభినందించారు. మంచి ధర్మం అనేది ఒక మాతానికి, వర్గానికి చెందినది కాదని అందరూ ఆచరించాల్సిన మంచి మార్గాన్ని సూచించేదే మంచి ధర్మం అని తెలిపారు. బాల్యం నుంచే మంచి ధర్మాన్ని ఆచరిస్తే వారు భవిష్యత్తులో ఉన్నతస్థాయిలో ఉంటార న్నారు. భగవద్గీత విశిష్టతను డాక్టర్. శంకర్ శర్మ చిన్నారులకు తెలియ జేశారు. విశ్వం యొక్క రహస్యం భవద్గీతలో చెప్పబడిందన్నారు. భగవ ద్గీతను చదవడం వల్ల పర్యావరణానికి తోటి మానవులకు కీడు చేయకు ండా ఉంటారన్నారు. వచ్చిన చిన్నారులను ఆయన ఆశీర్వదించారు. పూజ్య స్వామిని సుప్రేమానంద సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ సన్మాన సభ

విశాలాంధ్ర- ఎమ్మిగనూరు : ఆర్.ఎం.భాష టి.ఐ.2ఆదోని ఆర్.ఇ.ఎస్. స్క్వాడ్లో ఏపీఎస్ఆర్టీసీలో 39 సంవత్సరాలు కండక్టర్గా, ఏ డిసిగా, టి.ఐ 3గా, టి.ఐ2గా పదోన్నతులు పొంది బుధవారం రోజు పదవీ విరమణ గావించారు. ఎమ్మిగనూరులోని స్థానిక ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్లో ఆదివారం పదవీ విరమణ సన్మానోత్సవ సభ నిర్వహించారు. ఈ సభకు కర్నూలు 1, కర్నూలు 2, పత్తికొండ, ఎమ్మిగనూరు, ఆదోని డిపోలలో పనిచేస్తున్న ఉద్యోగులంతా వచ్చి ఆయనకు ఘనంగా సన్మానించి ఆయన తదుపరి జీవితాన్ని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ముస్తాక్ అహ్మద్,(నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి), హరి బాబు (నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి ఆదోని) కర్నూలు జిల్లాలో ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర - ఆలూరు : మండల కేంద్రంలోని ఆలూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు గద్దం నాగరాజ్ మృతి టిడిపి పార్టీకి తీరని లోటుని ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. ఆదివారం టీడీపీ సీనియర్ నాయకుడు గద్దం నాగరాజ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వీరభద్ర గౌడ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీకి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నివాళు అర్పించిన వారిలో మాజీ ఎంపీటీసీ నర్సప్ప, భాస్కర్, వన్నూరు వలి, అంజి, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

త్కైక్వాండో సమ్మర్ కోచింగ్ క్యాంపు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వేసవిలో సమయం వృథా చేయకుండా త్కైక్వాండో లాంటి క్రీడలు సాధన చేయాలని కర్నూలు నగరపాలక సం స్థ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు, సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్‌శర్మ సూచించారు. ఆదివారం కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్కైక్వాండో సమ్మర్ కోచింగ్ క్యాంపును వీకర్‌సెక్షన్ కాలనీ సుందరయ్యపార్కు ఆవరణలో కమిషనర్ ఎస్.రవీంద్రబాబు, డాక్టర్‌శంకర్‌శర్మ ఆది వారం ప్రారంభించారు. సుందరయ్య పార్కు అభివృ ద్ధి కమిటీ కన్వీనర్ పి.చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ఆత్మరక్షణకు సంబంధించిన యుద్ధక్రీడ త్కైక్వాండో దక్షిణ కొరియాలో ప్రారంభమైందని తెలిపారు. ఎదుటి వ్యక్తిని గౌరవంగా చూడటం, పట్టువదలని క్రమశిక్షణ, స్వీయ నియంత్రణ, జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురయినా తట్టుకునే సామర్థ్యం కలిగి ఉండాలని త్కైక్వాండో నిబంధనలో ముఖ్యాంశాల న్నారు. 2000 సంవత్సరం నుంచి త్కైక్వాండోకు ఒలింపిక్స్‌లో కూడా పాల్గొనే అవకాశం కల్పించార న్నారు. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయిలలో పాల్గొనే అవకాశాలు వస్తాయన్నారు. వారివారి సాధ నను బట్టి గ్రేడిరగ్ బెల్ట్‌లు ఇస్తారన్నారు. ఈ క్రీడలను ఆత్మరక్షణకోసం మాత్రమే వాడలన్నారు. సాధన చేశానని ఎక్కడ బడితే అక్కడ ప్రయోగించరా దన్నారు. బయటి ప్రపంచంలో సంఘవిద్రోహశక్తులు, అమ్మాయిలను ఈవిటీసింగ్ చేయడం లాంటి వారిని ప్రతిఘటించే సందర్భంలో ఇలాంటి క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. దీంతోపాటు త్కైక్వాండో ఆత్మరక్షణకే కాదు, ఉన్నత చదువులలో, ఉద్యోగాల లో ఎంతో తోడ్పడుతాయని అన్నారు. డబ్బు, ఆస్తులు పోగొట్టుకుంటే తిరిగి సంపాదించవచ్చని గడిచిన సమయాన్ని మాత్రం పొందలేమన్నారు. అందుకే సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఇటీవల పదోతరగతిలో ఒక అమ్మాయి అన్ని సబ్జెక్టులలో వందకు వంద మార్కులు సాధించింద ంటే ఎలా వచ్చాయి అన్ని మార్కులంటే మా అమ్మా యి సెల్‌ఫోన్ వాడదు, సమయం వృధా చేయదని తల్లిదండ్రులు చెప్పారని గుర్తుచేశారు. అందుకే మీరుకూడా తగిన జాగ్రత్తలో ముందుకెళ్లాలన్నారు. త్కైక్వాండో కోచ్ జి.షబ్బీర్‌హుస్సేన్‌ను కమిషనర్ అభినందించారు. డాక్టర్ శంకర్‌శర్మ మాట్లాడుతూ చదువు క్రీడలు జీవిత లక్ష్యాన్ని నెరవేరుస్తాయని, చదువుతోపాటు క్రీడలను కూడా బ్యాలెన్స్ చేసుకోవాలన్నారు. పస్తుతం విద్యార్థులు సెల్‌ఫోన్లు, సినియాలు, టివిల వంటి వాటితో సమయం వృథా చేయకుండా వేసవిలో త్కైక్వాండోలాంటి మార్షల్ హార్ట్స్‌లో సాధన చేయాలని అన్నారు. త్కైక్వాండో సాధనతో ప్రాణాయామం, యోగ, ఫిజికల్ ఎక్సైజ్, చక్కటి క్రమశిక్షణ లాంటివి మెరుగుపడతాయని అన్నారు. చదువు ,క్రీడలలో చక్కటి భవిష్యత్తును పొందాలని క్రీడాకారులకు సూచించారు. ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహ మాట్లాడుతూ చదువు జీవితాన్ని మార్చే ఆయుధమని, దానికి తోడుగా ఆరోగ్యాన్ని అందించేవి క్రీడలని సూచించారు. అనంతరం జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయిన త్కైక్వాండో క్రీడాకారులు డి.సుగంధిని, బి.లేఖ్యశ్రీచందన, షేక్ ఇర్ఫాన్ అహ్మద్‌లను అతిథులు పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో త్కైక్వాండో కోచ్ షబ్బీర్ హుస్సేన్ , విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

మాధవరంలో 20 ఏళ్ల తర్వాత అపూర్వ కలయిక

విశాలాంధ్ర - మంత్రాలయం : మంత్రాలయం మండలం లోని మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10తరగతి (2004-2005) చదివిన విద్యార్థులు 20ఏళ్ల తరువాత అపూర్వ కలిశారు. ఆదివారం మాధవరం ప్రాథమిక పాఠశాల ఆవరణ ంలో అప్పటి చదువులు చెప్పిన గురువులు రిటైర్డ్ హెయం ముక్కరన్న, సి.బెలగల్ ఎంఈవో ఆదాం బాష, ఎమ్మిగనూరు బాలికల పాఠశాల హెచ్‌ఎం కృష్ణ మూర్తి, బనగానపల్లె టంగుటూరి హెచ్ ఎం పర్వీన్ బాను, ఉపాధ్యాయులు శ్రీదేవి, గోపాల్, అనురాధ, జయరాజు, భీమన్న,ప్రేమమ్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రమోద్ కుమార్, హెబ్సిభా, ఆర్‌ఎంపీ డాక్టర్ నర్సింహులులకు ఘనంగా సన్మానించారు. అప్పటి గురువులు, విద్యార్థులు అలనాటి జ్ఞాపకా లను పంచుకున్నారు. తరగతి గదులను తమ స్థలాల ను చూసి ఉపాధ్యాయులు, విద్యార్థులు కన్నీరు పెట్టు కున్నారు. గురువులకు మెమోంటో, శాలువ, పూల మాల, బహుమతులతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులపై పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. 2004-2005 పదవతరగతి బ్యాచ్ విధ్యార్థులు భీమిరెడ్డిప్రవీణ్ కుమార్ బసవరాజు తిరుమల నాయుడు మధుకుమార్, మౌనయ్య ఆచార్, ఎండి నర్సింహులు,అల్లే సురేష్, కృష్ణ, నరసప్పగుంటెప్పమంజునాథ్ ఆచార్ బిజే రాజు రమ్యశ్రీవనిత, సంధ్యారాణి విజయలక్ష్మి నరసమ్మ భారతిభీమేష్ రవి కుమార్ రమేష్ నరసన్న నరసప్ప పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

మతాల మధ్య చిచ్చు పెడితే సహించేది లేదు

విశాలాంధ్ర-నందవరం : మతాలు కులాల మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని టిడిపి నాయకులు అన్నా రు. ఆదివారం నందవరం పోలీస్ స్టేషన్‌లో నాగేంద్రప్రసాద్‌పై ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ శివారులోని ఐకొండ ప్రాంత ము నందు వెలసిన శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ కంటిపై బండారాయితో కొందరు అల్లరి మూకలు ముఖాన్ని ధ్వంసం చేయ డం జరిగిందని, విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి. జయనాగేశ్వర రెడ్డి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి మతాలు, కులాలు చూడకుండా ఎవరైతే విగ్రహాన్ని ధ్వంసం చేసారో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించార న్నారు. కానీ కోనేరు నాగేంద్రప్రసాద్ వ్యక్తి మతా లను రెచ్చగొట్టే విధంగా, 69, 79 అంటూ బ్యాచుల పేర్లు చెప్పి, ప్రెస్ నోట్ ఇవ్వడం సిగ్గుచేటన్నారు. అభివృద్ధి పథం లో దూసుకెళ్తుందని, ఎమ్మెల్యే ప్రశాంత వాతావరణంలో ఎమ్మిగనూరును అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్ ఛార్జ్ ఖాసీం వలి, జనసేన యల్లప్ప, బిజెపి నాయకులు నారాయణ, కూటమి నాయకులు వీరేష్, అదిశేషు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నేడు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు (Meekosam.ap.gov.in) వెబ్సైట్‌లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

శాంతియుత వాతావరణంలో దేవర జరుపుకోవాలి

విశాలాంధ్ర - నందవరం : నాగలదిన్నె గ్రామంలో 6,7 తేదీల్లో గ్రామ దేవత దేవరను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మిగ నూరు డీఎస్పీ ఉపెంద్రబాబు తెలిపారు. ఆదివారం గ్రామానికి చెంది న గ్రామ పెద్దలను, గ్రామ నాయకులను గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి గొడవలు లేకుండా శాంతియుత వాతావరణములో దేవర కార్యక్రమాన్ని జరుపుకోవాలని, వ్యక్తిగత కారణాలతో గొడవలు సృష్టిం చాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీకు ఎలాంటి సమస్య ఉన్న పోలీసులకు తెలియజేస్తే వాటిని పరిష్కరిస్తా మని, వ్యక్తిగతంగా తీసుకొని గొడవ సృష్టించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ మధుసూదన్ రావు, ఎస్ఐ కేశవ పాల్గొన్నారు.

ప్రశాంతంగా నీట్ యూజీ పరీక్షల నిర్వహణ

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో నీట్ యూజీ పరీక్ష ప్రశాంతంగా జరిగాయని, 98.10 శాతం విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరైనట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఆదివారం నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాల, క్లస్టర్ యూనివర్సిటీలలో నీట్ యూజీ పరీక్షలు జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష నిర్వహణ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కర్నూలు నగరంలోని 16పరీక్షా కేంద్రాల్లో నీట్ యూజీ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షకు మొత్తం 4466 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, ఇందులో 4381విద్యార్థులు పరీక్ష కు హాజరు కాగా 85మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, 98.10 శాతం విద్యార్థులు నీట్ యూజీ పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 05, మే 2025

విద్యుత్ లైన్ల సమస్యలను పరిష్కరించాలి : మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలో సాయంత్రం విద్యుత్ శాఖ అధికారులను వెంటపెట్టుకుని, పెట్రోల్ బంక్ సర్కిల్, బీసీ కాలనీ, ఎన్జీవో కాలనీ, కరీం బాగ్ తదితర వీధుల్లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కలియ తిరిగారు. 33 కేవీ కరెంట్ లైన్ ఇళ్ల మధ్యలో, పొలాల పైన కరెంట్ పోల్స్ ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి మంత్రి తీసుకొచ్చారు.. గడిచిన ఎన్నికల ప్రచారములో ప్రజల ఎన్నోసార్లు తమ దృష్టికి తెలియజేశారని మంత్రి గుర్తు చేస్తూ వారికి ఇచ్చిన మాట ప్రకారం సంపూర్ణంగా, ప్రణాళికబద్ధంగా ఇళ్లమీద, ఇళ్ల మధ్యలో ఉన్నటువంటి 33 కేవీ కరెంట్ పోల్స్‌ను తొలగించి భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా తగు రీతిలో చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఉన్నత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏడి మద్దిలేటి, విద్యుత్ ఏఈలు గజప్ప, శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు కాసింబాబు, విద్యుత్ సిబ్బంది కొన్నాళ్లు , సీఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

మతాల మధ్య చిచ్చు పెడితే సహించేది లేదు

విశాలాంధ్ర - నందవరం : మతాలు కులాల మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని టిడిపి నాయకులు అన్నారు. ఆదివారం నందవరం పోలీస్ స్టేషన్ లో నాగేంద్రప్రసాద్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివారులోని ఐకొండ ప్రాంతము నందు వెలసిన శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ కంటిపై బండా రాయితో కొందరు అల్లరి మూకలు ముఖాన్ని ధ్వంసం చేయడం జరిగిందని, విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి. జయనాగేశ్వర రెడ్డి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి మతాలు, కులాలు చూడకుండా ఎవరైతే విగ్రహాన్ని ధ్వంసం చేసారో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. కానీ కోనేరు నాగేంద్రప్రసాద్ వ్యక్తి మతాలను రెచ్చగొట్టే విధంగా, 69, 79 అంటూ బ్యాచుల పేర్లు చెప్పి, ప్రెస్ నోట్ ఇవ్వడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే బివి చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక, ప్రశాంతంగా వున్న హిందూ, ముస్లింల ఐక్యతను దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం ఏమాత్రం సరియైనది కాదని, ఇలాగే జరిగితే భవిష్యత్తులో జరుగబోయే పరిణామాలకు కోనేరే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని మతాలు, అన్ని కులాలను కలుపుకొని అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని, ఎమ్మెల్యే ప్రశాంత వాతావరణంలో ఎమ్మిగనూరును అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. హిందూ, ముస్లింలను ఒకరిపై ఒకరు రెచ్చగొట్టే విధంగా చేస్తున్న కోనేరు నాగేంద్రప్రసాద్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐకి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఖాసీం వలి, జనసేన యల్లప్ప, బిజెపి నాయకులు నారాయణ, కూటమి నాయకులు వీరేష్, అదిశేషు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

భగీరథ మహర్షి జయంతి వేడుకలలో మంత్రి ఎన్ఎండీ ఫరూక్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా బిసి వెల్ఫేర్ కార్యాలయంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ భగీరథుడు వారి పూర్వ పితామహులకు స్వర్గప్రాప్తి కల్పించుటకు దివి నుండి గంగను భువికి దిగివచ్చేలా చేశారని, ఆ మహాప్రయత్నం చేసి జలంను భూమిపై తెచ్చిన ఆ మహానీయుడిని స్మరించడం మనందరి బాధ్యత అని కొనియాడారు. ఈ కార్యాక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఆర్.ఓబులేసు, జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పరి సురేష్ కుమార్, సగర సంఘం నాయకులు టీవై శివయ్య, బాలరాజు, బాలాజి, చిన్నయ్య, ఇతర సంఘ నాయకులు, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మైసూర్ చాముండేశ్వరీ అమ్మవారికి నంద్యాల ఎంపీ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కర్నాటక రాష్ట్రంలోని మైసూర్ పట్టణంలో వెలసిన శ్రీచాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీ చాముండేశ్వరీ అమ్మవారి ఆలయం చేరుకోగానే ఆలయ అధికారులు, వేదపండితులు ఘన స్వాగతం పలికి అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం తదితర విశేష పూజలు చేయించారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదం అందించి అమ్మవారి పటం అందించి సన్మానం చేశారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు కొలిమిగుండ్ల పట్టణానికి చెందిన కొప్పుల శేషశయనా రెడ్డి కుమారుడు కొప్పుల రాజేశ్వర రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.30వేల చందాను డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక పండితులకు ఆదివారం అందజేశారు.

పదవి విరమణ సన్మాన సభ

విశాలాంధ్ర- ఎమ్మిగనూరు : ఆర్.ఎం.భాష టి.ఐ.2ఆదోని ఆర్.ఇ.ఎస్. స్క్వాడ్లో ఏపీఎస్ఆర్టీసీలో 39 సంవత్సరాలు కండక్టర్గా, ఏ డిసిగా, టి.ఐ 3గా, టి.ఐ2గా పదోన్నతులు పొంది బుధవారం రోజు పదవీ విరమణ గావించారు. ఎమ్మిగనూరులోని స్థానిక ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్లో ఆదివారం పదవీ విరమణ సన్మానోత్సవ సభ నిర్వహించారు. ఈ సభకు కర్నూలు 1, కర్నూలు 2, పత్తికొండ, ఎమ్మిగనూరు, ఆదోని డిపోలలో పనిచేస్తున్న ఉద్యోగులంతా వచ్చి ఆయనకు ఘనంగా సన్మానించి ఆయన తదుపరి జీవితాన్ని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ముస్తాక్ అహ్మద్,(నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి), హరి బాబు (నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి ఆదోని) కర్నూలు జిల్లాలో ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు కొత్త పింఛన్‌లు మంజూరు చేయాలి

- గౌరవాధ్యక్షులుగా డాక్టర్ రవికృష్ణ
- అధ్యక్షులుగా ఎం.పీ.వి. రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో గౌరవాధ్యక్షులుగా డాక్టర్ గుర్రాల రవికృష్ణ, గౌరవ సలహాదారుగా వెదుర్ల రామచంద్రరావు, అధ్యక్షులుగా ఎం.పీ.వి. రమణయ్య, ప్రధాన కార్యదర్శి గా రామలింగం, కోశాధికారిగా రామకృష్ణ, సలహా మండలి సభ్యులుగా డాక్టర్ మధుసూదనరావు, ఏ.వి. ఆర్. ప్రసాద్, లాలిస్వామి, షేక్షావలిరెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్గా హనీఫ్ ఖాన్, ఉపాధ్యక్షులుగా సుబ్బారెడ్డి, వెంకటరావు, అవుకు రంగడు, రంగస్వామి సంయుక్త కార్యదర్శులుగా ఇంతియాజ్, మధుకుమార్, వీరభరతుడు, మహిళా విభాగం కన్వీనర్గా కళ్యాణి, ఉద్యోగస్తుల విభాగం కన్వీనర్గా రామకిషోర్ వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగాచలపతి, శ్రీనివాసులు, దుర్గారావు, కిరణ్ కుమార్,నబిరసూల్‌లను ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యవర్గ సమావేశంలో దివ్యాంగుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, అధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ మూడు వేల నుండి ఆరు వేలకు పెంచినందుకు, దివ్యాంగ క్రీడాకారులకు ఉద్యోగ విద్యా అవకాశాలలో స్పోర్ట్స్ కోటాలో చేర్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. అర్హత ఉన్న దివ్యాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, ఇంటి స్థలాలు, ఇండ్లు కేటాయించేటప్పుడు దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు తమ బడ్జెట్‌లో విధిగా ఐదు శాతం దివ్యాంగుల సంక్షేమానికి వినియోగించాలని, ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ స్థలాలలో దివ్యాంగుల సౌకర్యం కోసం రాంపులు ఏర్పాటు చేయాలని, అంత్యోదయ కార్డులు అర్హత కలిగిన దివ్యాంగులకు మంజూరు చేయాలని, దివ్యాంగుల స్వయం సహాయక గ్రూపులు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి అవకాశాలు పెంచాలని, దివ్యాంగులలో అవసరమైన వారికి మూడు చక్రాల సైకిళ్లు, స్కూటర్లు, చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు ఇతర ఉపకరణాలు అందజేయాలని కోరారు. కేంద్ర దివ్యాంగుల రక్షణ చట్టంపై పోలీసు, ఇతర ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వం అవగాహన కల్పించి దివ్యాంగుల హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుల హక్కులు, రక్షణ చట్టం పై అవగాహన పెంచడానికి త్వరలోనే సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా దివ్యాంగుల సంక్షేమ సం ఘం ప్రతినెల అవసరమైన వారికి మందుల పంపిణీ, ప్రత్యేక ఉపకరణాలు అందజేయడం వంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామన్నారు. దివ్యాంగులు తమ సమస్యల పరిష్కారం కోసం నంద్యాల బాలాజీ కాంప్లెక్ లో ఉన్న నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. జిల్లా కార్యవర్గ సమావేశాలు తరచు నిర్వహించి దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దివ్యాంగులు, జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష కేంద్రాలు పరిశీలన

కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా...

విశాలాంధ్ర - కర్నూలు : ఆదివారం మే 4న నీట్ యూజీ-2025 పరీక్ష సందర్భంగా కర్నూలు కేంద్రంలోని రాయలసీమ విశ్వవిద్యాలయం, కర్నూలు గవర్నమెంట్ కళాశాల ఫర్ మెన్, సిల్వర్ జూబ్లీ కళాశాల, కర్నూలు ప్రభుత్వ జూనియర్ కళాశాల టౌన్ నీట్ పరీక్ష కేంద్రాలను కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. కర్నూలు జిల్లా కేంద్రంలోని 16 పరీక్షా కేంద్రాల వద్ద నీట్ పరీక్ష కు 200 పైగా పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించామన్నారు. పరీక్షను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించే విధంగా పోలీసులు పకడ్బందీ తనిఖీలు నిర్వహించి అభ్యర్థులను లోపలికి అనుమతించామన్నారు. ప్రతి కేంద్రానికి ఒక సిఐ లేదా ఎస్ఐ స్థాయి పోలీసు అధికారిని నియమించడం జరిగిందన్నారు.ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. అడిషనల్ ఎస్పీతో పాటు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ , సిఐలు ఉన్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నేడు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అర్జీదారులు (Meekosam.ap.gov.in) వెబ్సైట్‌లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

పశాంతంగా నీట్ యూజీ పరీక్షల నిర్వహణ

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో నీట్ యూజీ పరీక్ష ప్రశాంతంగా జరిగాయని, 98.10 శాతం విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరైనట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఆదివారం నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాల, క్లస్టర్ యూనివర్సిటీలలో నీట్ యూజీ పరీక్షలు జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష నిర్వహణ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కర్నూలు నగరంలోని 16పరీక్షా కేంద్రాల్లో నీట్ యూజీ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షకు మొత్తం 4466 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, ఇందులో 4381విద్యార్థులు పరీక్ష కు హాజరు కాగా 85మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, 98.10 శాతం విద్యార్థులు నీట్ యూజీ పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

టీడీపీ నాయకుడు మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర - ఆలూరు : మండల కేంద్రంలోని ఆలూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు గద్దం నాగరాజ్ మృతి టిడిపి పార్టీకి తీరని లోటుని ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. ఆదివారం టీడీపీ సీనియర్ నాయకుడు గద్దం నాగరాజ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వీరభద్ర గౌడ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీకి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నివాళ్లు అర్పించిన వారిలో మాజీ ఎంపీటీసీ నర్సప్ప, భాస్కర్, వన్నూరు వలి, అంజి, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాధవరంలో 20 ఏళ్ల తర్వాత అపూర్వ కలయిక

విశాలాంధ్ర - మంత్రాలయం : మంత్రాలయం మండలం లోని మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10తరగతి (2004-2005) చదివిన విద్యార్థులు 20ఏళ్ల తరువాత అపూర్వ కలిశారు. ఆదివారం మాధవరం ప్రాథమిక పాఠశాల ఆవరణ లో అప్పటి చదువులు చెప్పిన గురువులు రిటైర్డ్ హెయం ముక్కరన్న, సి.బెలగల్ ఎంఈవో ఆదాం బాష, ఎమ్మిగనూరు బాలికల పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి, బనగానపల్లె టంగుటూరి హెచ్ ఎం పర్వీన్ బాను, ఉపాధ్యాయులు శ్రీదేవి, గోపాల్, అనురాధ, జయరాజు, భీమన్న,ప్రేమమ్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రమోద్ కుమార్, హెబ్సిభా, ఆర్ఎంపీ డాక్టర్ నర్సింహులులకు ఘనంగా సన్మానించారు. అప్పటి గురువులు, విద్యార్థులు అలనాటి జ్ఞాపకా లను పంచుకున్నారు. తరగతి గదులను తమ స్థలాలను చూసి ఉపాధ్యాయులు, విద్యార్థులు కన్నీరు పెట్టు కున్నారు. గురువులకు మెమోంటో, శాలువ, పూల మాల, బహుమతులతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులపై పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. 2004-2005 పదవతరగతి బ్యాచ్ విధ్యార్థులు భీమిరెడ్డిప్రవీణ్ కుమార్ బసవరాజు తిరుమల నాయుడు మధుకుమార్, మౌనయ్య ఆచార్, ఎండి నర్సింహులు,అల్లే సురేష్, కృష్ణ, నరసప్పగుంటెప్పమంజునాథ్ ఆచార్ బిజే రాజు రమ్యశ్రీవనిత, సంధ్యరాణి విజయలక్ష్మి నరసమ్మ భారతిభీమేష్ రవి కుమార్ రమేష్ నరసన్న నరసప్ప పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో దేవర జరుపుకోవాలి

విశాలాంధ్ర - నందవరం : నాగలదిన్నె గ్రామంలో 6,7 తేదీల్లో గ్రామ దేవత దేవరను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మిగ నూరు డీఎస్పీ ఉపెంద్రబాబు తెలిపారు. అదివారం గ్రామానికి చెంది న గ్రామ పెద్దలను, గ్రామ నాయకులను గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి గొడవలు లేకుండా శాంతియుత వాతావరణములో దేవర కార్యక్రమాన్ని జరుపుకోవాలని, వ్యక్తిగత కారణాలతో గొడవలు సృష్టిం చాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీకు ఎలాంటి సమస్య ఉన్న పోలీసులకు తెలియజేస్తే వాటిని పరిష్కరిస్తా మని, వ్యక్తిగతంగా తీసుకొని గొడవ సృష్టించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ మధుసూదన్ రావు, ఎస్ఐ కేశవ పాల్గొన్నారు.